TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 18 | 8- 4 - 2024 శనివారం | పేజీలు : 6 | వెల.4/-

# ప్రతిపక్షం టార్గెట్!

## వలంటీర్లే అస్త్రం

- వారి సేవలు ఇప్పుడు వద్దన్న ఈసీ
- ఎన్నికలు అయ్యేదాకా దూరం దూరం
- ఆదేశాలు జారీ చేసిన అధికారులు
- పొలిటికల్ ఇష్యూగా మారిన సీన్
- గ్రామాల్లో సక్రమంగా అందని పెన్షన్లు
- రాజీనామాలు చేస్తున్న వలంటీర్లు
- ఇదంతా బాబు పనే అని జగన్ కామెంట్స్
- తొలి సంతకం వలంటీర్ల పునరుద్ధరణకే అంటూ హామీ
- వ్యతిరేకమేమీ కాదన్న చంద్రబాబు
- పార్టీలకు ప్రధాన అస్త్రంగా మారిన వలంటీర్లు
- ఏపీలో పేలుతున్న మాటల తూటాలు

ఏపీలో వలంటీర్ల వ్యవహారం రాజకీయ పార్టీల అస్త్రంగా మారుతోంది. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంతో రాజకీయంగా ఈ అంశం వివాదాస్పదంగా మారింది. జగన్ ముఖ్యమంత్రి అయిన సమయం నుంచి సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. ప్రతీ నెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వలంటీర్లు పెన్షన్లు అందిస్తున్నారు. తాజాగా ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎన్నికల సంఘం వలంటీర్లను పెన్షన్ల పంపిణీ బాధ్యతల నుంచి తప్పించింది. దీంతో... సచివాలయాల వద్దకు వచ్చి పెన్షన్లు తీసుకోవటం లబ్ధిదారులకు సమస్యకు కారణమైంది. ఈ పరిణామాలపైన ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు టార్గెట్ చేయగా.. చంద్రబాబును సీఎం జగన్ లక్ష్యంగా చేసుకుని విమర్శల దాడికి దిగుతున్నారు.

### అదే నా తొలిసంతకం.. జగన్ హామీ

ప్రతీ ఇంటికి దగ్గరైన వలంటీర్ల సేవలను చంద్రబాబు దూరం చేసారని జగన్ ఆరోపించారు. తాను అధికారంలోకి వస్తే తొలి సంతకం తిరిగి వలంటీర్ల నియామకం పైనే చేస్తానని ప్రకటించారు. అటు చంద్రబాబు సైతం తాను వలంటీర్లకు వ్యతిరేకం కాదని చెప్పుకొచ్చారు. వలంటీర్లకు వేతనాలు పెంచి.. విద్యార్హత ఉన్నవారికి మెరుగైన జీతం




వచ్చేలా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇటు తమ పైన రాకీయంగా వస్తున్న విమర్శల కారణంగా పలువురు వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. తాజాగా బస్సు యాత్రలో ఉన్న సీఎం జగన్‌ను కోవూరులో రాజీనామా చేసిన వలంటీర్లు కలిశారు. తాజా పరిణామాల నేపథ్యంలో తమ అనుభవాలను జగన్‌తో పంచుకున్నారు. ప్రతీ ఇంటిలోని లబ్ధిదారులు తమ సేవలను కొనసాగించాలని కోరుకుంటున్నారని వివరించారు.



### వారి గుండెల్లో రైళ్లు.. జగన్ కామెంట్స్


తమను అవమానించేలా పలువురు లీడర్లు చేస్తున్న వ్యాఖ్యలతోనే రాజీనామాలు చేశామని వలంటీర్లు అన్నారు. దీనికి స్పందించిన జగన్ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి వలంటీర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. వలంటీర్లను తప్పించిన చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ప్రతీ ఇంటికి ప్రభుత్వ సేవలు దగ్గర చేసే ఉద్దేశంతోనే తాము వలంటీర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. దీంతో, ఇప్పుడు ఎన్నికల సమయంలో పలువురు వలంటీర్లు రాజీనామా చేయటంతో.. కోడ్ ముగిసే వరకూ ఇంటికి అందుతున్న సేవల పైన కొత్త చర్చ మొదలైంది.



# మాధవీలత జీ..

## ప్రధాని ప్రశంసలు

- ఆప్ కీ అదాలత్ ప్రోగ్రామ్ బాగుందన్న మోదీ
- శుభాకాంక్షలు చెబుతూ ట్విట్టర్‌లో పోస్టు




బీజేపీ హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఆమె ఇటీవల ఓ జాతీయ మీడియా నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొని తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. దీనిపై మోదీ స్పందించారు. ''మాధవీలతా జీ. మీ 'ఆప్ కీ అదాలత్' ఎపిసోడ్ అద్భుతంగా ఉంది. చాలా కీలక అంశాలను మీరు లేవనెత్తారు. అవి ఎంతో తార్కికంగా ఉన్నాయి. మీకు నా శుభాకాంక్షలు'' అంటూ మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ ఎపిసోడ్ పునఃప్రసారాన్ని అందరూ చూడాలని కోరారు.

**అసదుద్దీన్‌పై పోటీ..** ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కొంపెల్ల మాధవీలతకు ఈ సారి భాజపా హైదరాబాద్ టికెట్‌ను కేటాయించింది. ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీపై ఆమె పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెకు కేంద్రం వైప్లస్ కేటగిరీ భద్రత కల్పించింది. లతామా ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా హైదరాబాద్ ఓల్డ్ సిటీలో తొమ్మిదేళ్లుగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# పూల కోసం వెళ్లి..

- నీట మునిగి ఇద్దరు యువకుల మృతి
- నిజామాబాద్ జిల్లాలో ఘటన

నిజామాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పువ్వుల కోసం చెరువులో దిగి ఇద్దరు యువకులు చనిపోయారు. ఈ విషాదకర ఘటన కుమ్మన్‌పల్లిలో ఆదివారం జరిగింది. కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యవకులు, మనోజ్, కుమార్ స్థానిక చెరువులో పువ్వుల కోసం దిగారు. ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. గమనించిన స్థానికులు మృతదేహాలను బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒకే రోజు ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# డిజిటలైజేషన్ భేష్ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు

- ఫోన్‌తోనే చెల్లింపులు
- భారత్‌లో మెరుగైన అభివృద్ధి
- చాలా రాష్ట్రాల్లో కళ్లారా చూశాం
- సరైన ఉపాధి, వస్తువులకు గిరాకీ
- ఆర్థిక పరిస్థితుల్లోనూ గణనీయమైన మార్పులు
- ఐరాస అధ్యక్షుడు ప్రావిన్స్ ప్రశంసలు

పేదరిక నిర్మూలన, కోట్లాది మంది ప్రజలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం చేయడంలో భారత్ పనితీరు అద్భుతమని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ (UNGA) అధ్యక్షుడు డేనిస్ ఫ్రాన్సిస్ కొనియాడారు. అందుకోసం డిజిటలైజేషన్‌ను సమర్థంగా వినియోగించుకుంటోందని అన్నారు. ఫోన్ లాంటి ఒక డివైజ్, డిజిటలైజేషన్ మోడల్‌తోనే ఇది సాధ్యమవుతోందని పేర్కొన్నారు. ఉత్పాదకతను పెంచడం, ఖర్చును తగ్గించడం, ఆర్థిక వ్యవస్థను సమర్థంగా మార్చడంలో డిజిటలీకరణ తోడ్పాటునందిస్తుందన్నారు.

### డిజిటలైజేషన్‌ని కళ్లారా చూశాం..

జనవరి 2226 మధ్య ఫ్రాన్సిస్ భారత్‌లో పర్యటించారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. జైపుర్, ముంబయిలో పర్యటించారు. పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, మేధోసంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశీలించిన అంశాలను ఆధారం చేసుకొని డిజిటలైజేషన్ వినియోగంతో భారత్ సాధిస్తున్న పురోగతిని ప్రశంసించారు. మహిళలు, రైతుల నుంచి ప్రతిఒక్కరూ తామున్న చోటు నుంచే చెల్లింపులు చేస్తున్నట్లు గుర్తించామని ఆయన చెప్పారు. దీంతో ప్రపంచ వేదికపై భారత పోటీతత్వం పెరుగుతోందని కొనియాడారు.

### మెరుగైన వసతులు.. కార్మికుల ఉపాధి..

దేశవ్యాప్తంగా మౌలిక వసతుల సదుపాయాల్లోనూ భారత్ గణనీయంగా పెట్టుబడులు పెడుతున్నట్లు గమనించామని ఫ్రాన్సిస్ తెలిపారు. దీంతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. కార్మికులకు నిరంతరం పని లభిస్తుందని చెప్పారు. వివిధ వస్తువులకు గిరాకీ పుంజుకుంటుందన్నారు. తద్వారా ఆర్థిక వ్యవస్థ గణనీయ వృద్ధి నమోదు చేస్తుందని తెలిపారు. అయితే, మౌలిక వసతుల అభివృద్ధిని పర్యావరణ అనుకూల విధానాలతో ముడిపెట్టాలని సూచించారు. లేదంటే భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా పరిణమిస్తుందని చెప్పారు.

# మోదీతోనే అభివృద్ధి

### బస్తీ దవాఖానాలకు ఫండ్స్

### బస్తీల్లో పర్యటించి ప్రచారం చేసిన కిషన్‌రెడ్డి

బస్తీ దవాఖానాలకు ప్రధాని మోదీనే నిధులు ఇస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బాగ్ అంబర్ పేట్ మల్లికార్జున నగర్ బస్తీ లో ఆదివారం కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. పదమూడు కోట్ల టాయిలెట్లను కట్టించారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కారణంగా ఇండ్లు కట్టలేదన్నారు. దేశంలో నాలుగు కోట్ల ఇళ్లను కట్టించారని కరోనా సమయంలో పేదలను ఆదుకున్నారని తెలిపారు. రేషన్ కార్డ్ ఉన్న పేదలకు అందరికీ ఉచితంగా బియ్యం ఇస్తున్నామన్నారు. కరోనా సమయంలో పేదల ప్రాణాలు కాపాడటం కోసం ఉచిత వ్యాక్సిన్ ఇచ్చామన్నారు. బస్తీ దవాఖానలకు మోదీనే నిధులు ఇస్తున్నారని తెలిపారు. స్కూల్ లలో డిజిటల్ క్లాస్ రూమ్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. గాంధీ, ఈఎస్ఐ హాస్పిటల్స్‌ని అభివృద్ధి చేస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు మంజూరు చేశాం.. అది పూర్తవుతే హైదరాబాద్ విస్తరిస్తుందన్నారు. అంబర్ పేట్ బిడ్డగా ఎమ్మెల్యేగా నన్ను మూడు సార్లు గెలిపించారని తెలిపారు. మీ బిడ్డగా మరోసారి మీ ముందుకు వచ్చానని అన్నారు. వచ్చే నెల 13వ తేదీన ఓటేసి.. తనను, మోదీని గెలిపించాలని కోరారు. అనంతరం శివంరోడ్‌లో సత్యసాయి సేవా సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కిషన్ రెడ్డి ప్రారంభించారు. అక్కడి నుంచి అమీర్ పేట్ కీర్తి అపార్ట్మెంట్స్ వాసులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశంలో ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ చేపట్టే ప్రయోజనాలను వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు.



# డ్రాగన్ దూకుడుకు కళ్లెం

## చైనాకు బ్యాడ్ న్యూస్

- ఆకస్ కూటమిలోకి రాకున్న జపాన్?
- ఆస్ట్రేలియా, యూకే, యూఎస్ మధ్య కీలక చర్చలు
- కూటమి ఏర్పాటుపై రుసరుసలాడుతున్న చైనా
- రేపు భేటీ కానున్న ఆకస్ కూటమి రక్షణ మంత్రులు

దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్ దూకుడును కట్టడి చేసేందుకు జపాన్ కీలక అడుగు వేస్తోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా నౌకాదళానికి కీలకమైన అణుశక్తి సబ్‌మెరైన్ల తయారీ ఒప్పందమైన ఆకస్ (ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్)ను విస్తరించి దానిలోకి జపాన్‌ను కూడా తీసుకొనే ప్లాన్ చేస్తోంది. ఈ విషయాన్ని ఓ మీడియా సంస్థ తన కథనంలో పేర్కొంది. త్వరలోనే దీనిపై చర్చలు మొదలుకానున్నట్లు తెలుస్తోంది. అమెరికానే ఈ దిశగా చర్యలు ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ కూటమి కృత్రిమ మేధ, డ్రోన్లు, డీప్‌స్పేస్ రాడార్ల సాయంతో చైనాపై ఎల్లవేళలా నిఘా ఉంచే అవకాశం ఉందని తెలుస్తోంది.

### రేపు భేటీ కానున్న ఆకస్ కూటమి

ఆకస్ కూటమిలోని రక్షణ మంత్రులు సోమవారం భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఒప్పందంలోని పిల్లర్ 2ను బలోపేతం చేయడంపై ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. దీని కింద సభ్యదేశాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్, జలగర్భ, హైపర్‌సోనిక్ టెక్నాలజీ, కృత్రిమ మేధ సైబర్ సాంకేతికను అభివృద్ధి చేయనున్నారు. ఇక ఈ ఒప్పందంలో మొదటి పిల్లర్ కింద ఆస్ట్రేలియాకు అణుశక్తి సబ్‌మెరైన్లు అందించనున్నారు.

### ఇంతకుముందే కీలక చర్చలు..

చైనాను కట్టడి చేయాలంటే టోక్యో ఈ కూటమిలోకి రావాలనే బలమైన వాదన ఉంది. అప్పుడే తైవాన్‌పై ఒక వేళ చైనా దాడి చేస్తే కట్టడి చేయడానికి అవకాశం ఉంటుందని జపాన్ మాజీ ప్రధాని టారో అసో పేర్కొన్నారు. 2023లో బ్రిటన్ ఫారెన్ అఫైర్స్ కమిటీ ఆకస్‌లోకి జపాన్, ద.కొరియాను తీసుకోవాలని సూచించింది. జోబైడెన్ సర్కారు ఆసియాలోని జపాన్, ఫిలిప్పీన్స్ దేశాలతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ కూటమి ఏర్పాటుపై చైనా రుసరుసలాడుతోంది. ప్రాంతీయంగా ఆయుధ పోటీనిని ఇది ఎగదోస్తుందని పేర్కొంది.

# ఎన్నికల తర్వాత బాబు జైలుకే

- పోలవరం జాప్యానికి ప్రధాన నిందితుడు అతడే
- వీళ్లు పొలిటికల్ డ్యాన్సర్స్
- నన్ను విమర్శించే నైతిక అర్హత లేదు
- వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శ



రానున్న ఎన్నికల తర్వాత చంద్రబాబు నాయుడు జైలుకి లేదా టీడీపీని బీజేపీలో విలీనం తప్పదని అంబటి రాంబాబు విమర్శించారు. సత్తెనపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై ఆదివారం ఆయన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి నిప్పులు చెరిగారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట లో నీ పార్టీ అభ్యర్థి పేరుకూడా తెలియనివాడివి నువ్వా నన్ను విమర్శించేది అని మండిపడ్డారు. చంద్రబాబుకు వైఎస్ఆర్ సీపీని, జగన్మోహన్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదని దుయ్యబట్టారు. నదులు ఎన్నో తెలుసా అని విమర్శిస్తున్న చంద్రబాబు పోలవరం ఎందుకు పూర్తికాలేదో చర్చిద్దాం రమ్మని సవాల్ విసిరారు. నీ అసమర్థత, డబ్బుకు కక్కుర్తి , మోడీ అన్నట్లు ఏటియం లా వాడుకోవడం వల్లే ఆలస్యమైందని, ఆలస్యానికి ప్రధాన నిందితుడు చంద్రబాబేనని ఆరోపించారు.

### విమర్శిస్తాను.. దూషించను..

నేనెప్పుడూ రాజకీయ విమర్శలు సహేతుకంగా, ధర్మబద్ధంగా చేస్తానన్నారు. అంతేతప్ప ఎవరిని దూషించినన్నారు. నిన్ను తిట్టిన వాడిని, నీ పక్కన పెట్టుకుని నాపై విమర్శలు చేస్తున్నావ్ బాబు గమనించుకో అన్నారు. గతంలో కన్నా లక్ష్మీనారాయణ.. చంద్రబాబు నాయుడుని వాడు, వీడు అని సంబోధిస్తూ మాట్లాడిన వీడియో క్లిప్పింగ్ ని ఆయన పాత్రికేయుల సమావేశంలో ప్రదర్శించారు. ఆ ఇంటర్వ్యూలో సదురు పాత్రికేయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అలా వాడు వీడు అనటం సమర్థనీయం కాదని సంస్కారవంతంగా గుర్తుచేసిన కన్నా పట్టించుకోలేదని ఇంకా చులకన చేసి చంద్రబాబు నాయుడు ని మాట్లాడాడని అంబటి గుర్తు చేశారు.

### రెండు రోజుల ప్రచారం.. 5 రోజుల జ్వరం...

మీ పక్రన తిరిగే పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకొని డ్యాన్సు వేస్తాడని, నేను కేవలం సంక్రాంతి పండక్కి మాత్రమ సాంప్రదాయబద్ధంగా సంతోషంలో తాండవ మాడతానన్నారు. రెండు రోజుల ప్రచారం చేసి ఐదు రోజులు జ్వరంతోవిశ్రాంతి తీసుకునే పవన్ కి ఎందుకు రాజకీయాలని విమర్శించారు. యువగళం పేరుతో రాష్ట్రమంతా తిరిగిన లోకేష్ ప్రస్తుతం మంగళగిరి కే పరిమితం మయ్యాడని ఎద్దేవా చేశారు. ఆ నియోజకవర్గం దాటి వచ్చే పరిస్తితిలేదన్నారు. చంద్రబాబు రాజకీయ డ్యాన్సర్ అని విమర్శించారు. కాంగ్రెస్‌తోనూ, తర్వాత బీజేపీతో, వామపక్షాలతోనూ సందర్భాన్ని, అవసరాన్ని బట్టి డ్యాన్సులు వేడని విమర్శించారు.

### ప్రజాగళం అట్టర్ ఫ్లాప్..

క్రోసూరు, సత్తెనపల్లిలో నిర్వహించిన చంద్రబాబు నాయుడి ప్రజాగళం బహిరంగ సభలు అట్టర్ ఫ్లాప్ అని అంబటి ఆరోపించారు. నీ ప్రజాగళం...బలం సత్తెనపల్లిలో తేలిపోయిందన్నారు. సుదీర్ఘ రాజకీయాల్లో ఉండి ముఖ్యమంత్రిగా చేసిన వాడివి, కూటమి తరఫున ప్రచారానికి వచ్చినప్పుడు నీ పక్కన బీజేపీ, జనసేన పార్టీల వారు ఏరని ప్రశ్నించారు. సభల్లో మీరే ఆ పార్టీల జెండాలు కూడా పెట్టుకుంటున్నారని అంబటి విమర్శించారు.

# జనమే స్టార్లు.. క్యాంపెయినర్లు

- వెల్లివిరిసిన ఆనందోత్సాహం
- ప్రకాశం జిల్లాలో పదోరోజు మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- కనిగిరిలో సీఎం జగన్ రోడ్ షో
- భారీ పోలీసు బందోబస్తు





ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రకాశం జిల్లా జనం నీరాజనం పలికారు. ముఖ్యమంత్రి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర ఆదివారం జిల్లాలో సాగింది. ఉదయం 10:30 గంటలకు జువ్విగుంట నుంచి జగన్ రోడ్ షో ప్రారంభమైంది. కనిగిరిలో సాగిన రోడ్ షోకు పార్టీ నాయకులు కార్యకర్తలు అశేషంగా తరలివచ్చారు. ఈ రోడ్ షోలో జగన్ ప్రజలకు అభివాదం చేస్తూముందుకు సాగారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు కొనకనిమెట్ల జంక్షన్ వద్ద భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి సుమారు మూడు లక్షల మంది పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు హాజరవుతారని అంచనా. బహిరంగ సభ అనంతరం రాత్రికి దర్శిలో ముఖ్యమంత్రి జగన్ రోడ్ షో నిర్వహించనున్నారు. ఆ మేరకు దర్శి వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యమంత్రి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించింది.

### నేను అనాథను కాదు : మునగ అభిరామ్

కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన తనకు జగనన్నే దేవుడిగా తనను ఆదుకున్నాడని, తాను అనాథను కాదని మునగ అభిరామ్ అనే యువకుడు తెలిపాడు. తాను అనాథగా వీధి పాలు కాకుండా లైఫ్ లైన్ ఇచ్చారని, తనకు రూ.10లక్షల ఆర్థిక సాయం చేశారని సీఎం జగన్ కు అభిరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది సరే ... వృద్ధులు, యువకులు, ఆడ, మగ తేడా లేకుండా మేమంతా సిద్ధం బస్సు యాత్రలో స్టార్ క్యాంపెయినర్లుగా నిలిచారు. సీఎం జగన్ బస్సు వెనుకే నడిచారు. సీఎం జగన్ అభివాదంతో ఆనందపరవశులయ్యారు. ఇక కె. అగ్రహారంలో అక్కడి అభిమానుల ఆనందోత్సాహానికి అవధి లేదు. పది గజమాలలతో సీఎం జగన్ కు ఆహ్వానం పలికారు.

### దెందులూరు నేతలు వైసీపీలో చేరిక

వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర పదవ రోజుకు చేరుకుంది. ఆదివారం ఉదయం ప్రకాశం జిల్లా జువ్విగుంటలో శనివారం రాత్రి బస చేశారు. ఉదయం ఏపీలోని బీసీ నేతలు అనేక మంది వైసీపీలో చేరారు. వీరిలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ నాయకులు ఉన్నారు. వీరందరూ పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గానికి చెందిన నాయకులే. టీడీపీ సాధికార స్టేట్ కన్వీనర్, ఏపీ గౌడ సంఘం అధ్యక్షులు చనుమోలు అశోక్ గౌడ్, క్లస్టర్ ఇన్ చార్జి భానూప్రకాష్, దెందులూరు సొసైటీ మాజీ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు, గౌడ సంఘం జిల్లా నేత ఎం.వరప్రసాద్, దెందులూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డీవీఆర్ కె చౌదరి, డీసీసీ కార్యదర్శి సీహెచ్ కిరణ్, పెదవేగి మండలం బీజేపీ అధ్యక్షుడు పొన్నూరు శంకర్ గౌడ్ మెడలో పార్టీ కండువాలను వేసి సీఎం జగన్ ఆహ్వానించారు.

# బాబూ.. నీ చిప్ వీకైంది

## నెల్లూరు వైసీపీ లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి


చంద్రబాబు చిప్ బాగా వీక్ అయిందని నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి సోషల్ మీడియా ద్వారా సెటైర్ వేశారు. విద్యార్థులకు రిజర్వేషన్లు తెచ్చింది తానేనని చంద్రబాబు చెప్పుకుంటున్నారని ..అంతేకాకుండా అబ్బాయిలు ఎదురుకట్నం ఇచ్చి పెళ్లి చేసుకునే పరిస్థితి కూడా తానే తెచ్చానని గొప్పలకు పోతున్నారంటూ విమర్శించారు. గతంలో బ్రిటిష్ వారిపై పోరాడి స్వాతంత్రం తెచ్చానని చంద్రబాబు బాంబు పేల్చారని.. ఆ షాక్ నుంచి తేరుకోకముందే మళ్లీ కామెడీ మొదలు పెట్టారంటూ ఎద్దేవా చేశారు.


### కూటమిలో కుమ్ములాటలు

మూడు పార్టీలు కలిసినప్పటికీ.. ఏపీలో వారికి ఎక్కడా సానుకూల పరిస్థితులు కనిపించడం లేదన్నారు. 60 నుంచి 70 స్థానాల్లో సొంత పార్టీ నేతలే చొక్కాలు పట్టుకుంటున్నారంటూ కూటమి పరిస్థితిని వివరించారు. కుమ్ములాటలు ఇప్పటికే చేయిదాటిపోయాయని.. బుజ్జగింపుల పేరిట తిరుగుబాటు నేతలకు కోట్లు ఆఫర్ చేస్తున్నా.. బాబు జిత్తులు ఫలించడం లేదన్నారు విజయసాయి రెడ్డి. నిన్నటిదాకా పల్లకీ మోసినవారే ఇవాళ కిందపడేసి పోతుండడంతో చంద్రబాబు తట్టుకోలేక పోతున్నారని.. ఆ ఒత్తిడితోనే ప్రచార సభల్లో టీడీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిస్తున్నారని కామెంట్ చేశారు. బాబు ప్రచారానికి వస్తే లాభం కంటే నష్టమే ఎక్కువని తెలుగుదేశం అభ్యర్థులు తలలు పట్టుకున్నారని తెలిపారు.

# పరవాడలో ఫార్మా బాంబు !

- వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి
- ఆల్కలీన్ మెటల్, అరబిందోలో ఒక్కొక్కరు
- ఐదుగురి పరిస్థితి విషమం
- వరుస ప్రమాదాలపై భయాందోళనలో జనం






విశాఖ పరిశ్రమలలో వరుసఅగ్ని ప్రమాదాలతో కార్మికులు బెంబేలెత్తుతున్నారు. ఈ సీరియల్ యాక్సిడెంట్లతో .. క్షణక్షణం ఏమి జరుగుతుందోనని స్థానిక ప్రజలుప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కు మంటున్నారు. తాజాగా అనకాపల్లి జిల్లా పరవాడ మండ లంలో వేర్వేరు ఫార్మా కంపెనీల్లో చోటు చేసుకున్న ప్రమాదాల్లో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ఈ వరుస ప్రమాదాలు జనంలో కలకలం రేపింది. కలవరం సృష్టించాయి. వివరాలు జవహర్ లాల్ ఫార్మాసిటీలో ఆల్కలీన్ మెటల్స్ యూనిట్ 3 ఓ మిథైల్ నైట్రేట్ గ్యాస్ లీక్ కావటంతో ఆరుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని అనకాపల్లి ప్రభుత్వ ఆసుత్రికి తరలిస్తుండగా సీహెచ్ రమణ అనే కార్మికుడు మృతి చెంచాడు. మరో అయిదుగురి పరిస్థితి విషమంగా ఉంది. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలానికి చెందిన రమణ కొన్నేళ్లుగా ఆల్కలీన్ మెటల్స్ ఫార్మా కంపెనీలో పని చేస్తున్నాడు. రమణకి ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు. మిగిలిన ఐదుగురు వ్యక్తులలో ముగ్గురు తీవ్ర గాయాలతో అనకాపల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన ఇద్దరు గాజువాకలోని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక అరబిందో ఫార్మా కంపెనీ అనుబంధ కంపెనీ ఎఫ్టోరియా యూనిట్ 6లో రియాక్టర్ పేలిన ఘటనలో ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఆళ్ల గోవిందా (32) తీవ్రంగా గాయపడగా అగనంపూడి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కార్మికుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

### ఈ కంపెనీలో ఇది మూడో ప్రమాదం

ఆల్కలీన్ మెటల్ కంపెనీలో ఇది మూడో ప్రమాదంగా చెబుతున్నారు. సేఫ్టీ ఆడిట్ నిర్వహించకపోవడంతో ఫార్మా కంపెనీలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్రమాదాలపై ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్, జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.కంపెనీ యాజమాన్యాల నిర్లక్ష్యంతోనే వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, కాలుష్యంతో జనం అల్లాడిపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఏలూరు, గుడివాడకు

# తాగునీరు

- కృష్ణా, గుంటూరు జిల్లాలకు జాప్యం
- అల్లాడుతున్న జనం



: తాగునీటి కోసం అల్లాడిపోతున్న కృష్ణ, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు నీటిపారుదల శాఖ ఎట్టకేలకు స్పందించింది. శనివారం నుంచే ప్రకాశం బ్యారేజీ నుంచి తాగునీటిని విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు శనివారం అర్ధరాత్రి విజయవాడలోని రైవస్ కాలువకు 1000 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ఈ కాలువలో చేరే నీటితో గుడివాడ, ఏలూరు నగర పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో చెరువులను నింపుతారు. ఇక కృష్ణాజిల్లా శివారు ప్రాంతాలు కృత్తివెన్ను, పెడన, నాగాయలంక పరిసర గ్రామాల్లో ఇప్పటికే చెరువులు అడుగంటి పోయాయి. గత వారం రోజులుగా తాగునీటి కోసం వందలాది గ్రామాల ప్రజలు మినరల్ వాటర్ కేంద్రాలకు బారులు తీరుతున్నారు. కనీసం వాటర్ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రకాశం బ్యారెజీలోని తూర్పు, పశ్చిమ కాలువలకు నీటిని విడుదల చేయలేదు. సోమవారం నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేస్తారని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు. ఈ నీరు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని గ్రామాలకు చేరాలంటే మరి రెండు మూడు రోజులు పడుతుంది. ఏది ఏమైనా విజయవాడ ప్రకాశం బ్యారేజీ అధికారులు కనీసం రైవస్ కాలువకు నీటిని విడుదల చేసినందుకు జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ ఎస్ ఈ ప్రసాద్ బాబు, ఈఈ కృష్ణారావు, ఏ ఈ వీ దినేష్ రైవస్ కాలువలో నీటిని విడుదల చేశారు.

# హిందూపురంలో బాలయ్య బిజీ బిజీ

- కూటమి నేతలతో ఆత్మీయ సమావేశం
- దళితులతో భేటీ.. ముస్లింలతో ఇఫ్తార్



శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ ఆదివారం పలు కార్యక్రమాలతో బిజీబిజీగా గడిపారు. ఉదయం బీజేపీ,టీడీపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలతో స్థానిక పూలకుంట లోని జేవీఎస్ ప్యాలెస్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న 2024 ఎన్నికలు రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఎన్నికలుగా భావించి ప్రతి ఒక్కరు పట్టుదలతో కృషి చేసి, టీడీపీ విజయం కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాగిస్తున్న పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బీకే పార్థసారథి హాజరయ్యారు. ఇదే సందర్భంలో మధ్యాహ్నం నాలుగు గంటలకు పట్టణంలోని ఆర్ఎంఎస్ హాలులో నందమూరి బాలకృష్ణ పలువురు దళిత నాయకులతో కార్యకర్తలతోప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకత అంశాలతో పాటు పలు సమస్యలపై బాలకృష్ణ దళిత వర్గాల నేతలతో చర్చించనున్నారు. ప్రధానంగా ఎస్సీ కార్పొరేషన్ నిధుల కేటాయింపు విషయంలో వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుపై దళిత నాయకులతో బాలకృష్ణ చర్చించనున్నారు. సాయంత్రం పట్టణంలోని మైనార్టీలతో ఇఫ్తార్ విందులో పాల్గొని మైనార్టీల సమస్యలపై చర్చిస్తారు.

# ఆర్టీఐపై పారదర్శకత ఉండాలి




### - మాజీ కమిషనర్ జి.శంకర్ నాయక్
### - సమాచార హక్కు చట్టం పైన అవగాహన సదస్సు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:
జిల్లాలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు చట్టం పైన అవగాహన సదస్సు ను ఆదివారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ఆర్టీఐ మాజీ సమాచార కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది.సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత,అధికారులు జవాబు దారిగా ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు.ఈ సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు.అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు.సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు.నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు.ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు.కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్య లు తీసుకుంటుం దన్నారు.సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలన్నారు.రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ,అధికారికి లేదన్నారు.సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి అంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్,ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షులు నమిండ్ల హరీష్, కుమారస్వామి,వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షులు సాదబోయిన రాజు,వీరేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్,మల్లె పాక నాగరాజు,పవన్, ప్రవీణ్,పెండేల కార్తీక్,కిరణ్,బందెల యాదలక్ష్మి, గోపికారాణి,డాక్టర్ కీర్తి రెడ్డి,రజిత, లయన్స్ క్లబ్ పద్మజ,రాఖి,దేవిక తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే విద్యార్థులకు ఫీ రీయంబర్స్ మెంట్ చెల్లించాలి

### సీనియర్ న్యాయవాది,తెలంగాణ ఉద్యమకారులు కోలకాని భూమయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/కరీంనగర్:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్,డిగ్రీ,పీజీ ,ఇంజనీరింగ్,వృత్తి విద్య కలశాలలకు పీజు రీయంబర్స్ చెల్లించాలని సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థినీ,విద్యార్థులు ఇంటర్,డిగ్రీ చదువుతున్నారు.ఈ విద్యా సంవత్సరం ముగుస్తున్న ఇప్పటి వరకు పీజు రీయంబర్స్ చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుంది.ప్రతి సంవత్సరం 7800 కోట్ల రూపాయలు పీజు రీయంబర్స్ మెంట్ క్రింద చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉన్నది.ప్రస్తుతం విద్యార్థిని,విద్యార్థులకు పరీక్షల సమయం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం పీజు రీయంబర్స్ మెంట్ చెల్లించక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.కలశాలల యాజమాన్యాలు పీజు విషయంలో విద్యార్థులను వత్తిడి చేస్తున్నారు.దానివల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణ కర్తవ్యంగా పీజు రీయంబర్స్ చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర విద్య శాఖ పైన ఉన్నది.

## ఉప్పలమ్మ దేవాలయంలో లక్ష పుష్పార్చన

### అమ్మ వారికి వెండి కిరీటం బహూకరించిన కిరణ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:
జనగామ పట్టణంలోని 27 వార్డులోని అమ్మ బావి ప్రాంతంలో గల ఉప్పలమ్మ దేవాలయంలో పూజారి వారణాసి పవన్ శర్మ ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కిరణ్ అనే భక్తుడు అమ్మవారికి వెండి కిరీటం బహూకరించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా,ఓరుగంటి ఆంజనేయులు,చెంచారపు బుచ్చిరెడ్డి,వీరారెడ్డి,ఆరుట్ల శోభ మహిళ భక్తులతో పాటు చిన్నం వంశీ,క్లర్కు రాజేందర్ రెడ్డి,మధు పూజారులు అవ్వరు ప్రసాద్ శర్మ,రాఘవ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం.



మన సాక్షి గొంతుక ప్రతినిధి
/మొయినాబాద్ రూరల్
మొయినాబాద్ మండలం లోని అజీజ్ నగర్ గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో,చదువుకున్న 1996-1997 బ్యాచి.చుట్టూ ప్రక్కల గ్రామల నుంచి వచ్చి విద్యను అభ్యసించే వాళ్ళమని. ఎన్ని కష్టాలు ఉన్న చదువును మరువలేమని గుర్తు చేసుకుంటూ, ఆత్మీయంగా పలకరించుకున్నారు 27 ఏండ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం చెప్పుకోలేని మధుర అనుభూతి అని ఆనందం లో మునిగిపోయారు! అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు.వారి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ సామజిక రంగాల్లో,వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతు న్నట్లు పేర్కొన్నారు.అదేవిదంగా తోటి విద్యార్థులు అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.రెడ్డిపల్లి మహేందర్. కుటుంబానికి 5000రూ00. కటికే హరిలాల్ కుటుంబానికి 5000రూ00. యమ్. సుధాకర్ కుటుంబానికి,7000రూ00. అదేవిదంగా. తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు.ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థుల కు స్టేషన్నారీ,అదించడం జరిగింది. ఎవరికి ఏ ఇబ్బందులు ఉన్న ఒకరి ఒకరము ఆదుకుని అందరికి అందుబాటులో ఉండాలని నిర్ణయించుకున్నారు...

## భువనగిరి పార్లమెంటు అభివృద్ధి సిపిఎం తోనే సాధ్యం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:
భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల అభివృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు.జనగామ మండలం పసరమడ్ల గ్రామ సీపీఎం శాఖ సమావేశం గడ్డం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ హాజరై మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే సిపిఎం నుండి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడని అన్నారు.గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని అన్నారు.భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఎర్రజెండాల ప్రాతినిధ్యం పార్లమెంటులో ఉండాలన్నారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు.అంతటి చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశ్నించే గొంతును పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి,జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్,నాయకులు అన్నబోయిన రాజు,బెజ్జరమైన మల్లేశం,గంధమాల యాదగిరి,ఎర్రబోయిన కరుణాకర్,బెజ్జరమైన శ్రీను,బోయిని స్వాములు,బోయిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగదేవపూర్ గ్రామంలో కోటి తలంబ్రాల దీక్ష

### పెద్ద ఎత్తుల పాల్గొన్న భక్తులు






గజ్వేల్,(జగదేవపూర్) ఏప్రిల్ 07,మనసాక్షి గొంతుక
భద్రాచల సీతారాముల కల్యాణానికి గ్రామ గ్రామాన కోటి తలంబ్రాల దీక్షను నిర్వహించి ఓడ్లను ఒలిపించి తలంబ్రాలుగా తయారు చేయించే బాధ్యద భద్రాచల దేవస్తానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజుకు అప్పగించారు.ఈ సందర్భంగా ఆదివారం నాడు జగదేవపూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి 3గంటల పాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో ఓడ్లను ఓలిచి తలంబ్రాలగా చేసి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేశారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మా స్వహస్తాలతో తయారుచేసిన ఈ తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కల్యాణానికి వెళ్లడం మా అదృష్టం అన్నారు. ఇలాంటి అవకాశం కలిగించిన రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ది శంకర్, వంటేరు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్,కొండల్, వెంకటేశం,లక్ష్మీనర్సయ్య, రాజయ్య,రఘురాం పాల్గొన్నారు.



# తడ్కల్ లో ఘనంగా షబ్ - ఏ- ఖదర్ వేడుకలు

## - ప్రవక్త హృదయంలో కురాన్ నిక్షిప్తమైన రోజు ,

మన సాక్షి గొంతుక ప్రతినిధి:-
కంగ్టి, ఏప్రిల్ 07,

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలోని మసీదులో శనివారం రాత్రి షబ్- ఏ- ఖదర్ మాసంలోనే కాదు ఇస్లాం చరిత్రలోనే అతి ముఖ్యమైన రాత్రి ఈ వేళలోనే ముకమ్మల్ ఖురాన్ (పూర్తి ఖురాన్) అంచెలంచెలుగా సందర్భోచితంగా ఆకాశం నుంచి దూత ద్వారా అల్లాహ్ మహమ్మద్ ప్రవక్త హృదయంలో నిక్షిప్తమైంది. ఇది జరగడానికి మొత్తం 23 ఏళ్లు పట్టింది.ఖురాన్ పూర్తిగా ప్రసంగ ధోరణిలో సాగుతుంది. భాగాలు,114 అధ్యాయాలు, 6600కు పైగా ఆయత్ లు ఉన్న ఖురాన్ లోని ఒక్కో వాక్యం ఒక్కో దైవాజ్ఞగా వినిపిస్తుంది. ఎంత చదివినా ఆసక్తి తరగాని దైవ గ్రంథం ఇలా పూర్తి ఖురాన్ నిక్షిప్తం అయిన రోజు షబ్- ఏ- ఖదర్ రాత్రి అందుకే ఈరోజు అంత ప్రాముఖ్యం ఏర్పడింది.

### " చదవడం వినడం ఎంతో ముఖ్యం "

రంజాన్ మాసంలో ఖురాన్ పూర్తిగా చదవడం వినడం ఎంతో ముఖ్యం. ఈ మాసంలో ఖురాన్ వింటే అల్లాహ్ కు ప్రీతిపాత్రులవుతారు. ఈ అవకాశం తరావీ నమాజ్ ద్వారా లభిస్తుంది. తరావీ నమాజ్ లలో హాఫెజ్ - ఏ- ఖురాన్ ( ఖురాన్ పూర్తిగా కంఠస్థం చేసినవారు) పూర్తిగా ఖురాన్ వినిపిస్తారు. చాలా మసీదుల్లో పూర్తి ఖురాన్ ను రంజాన్ మొదటి తేదీ నుంచి 18 తేది వరకు వినిపిస్తారు. 19 తేదీ నుంచి 27వ తేదీ వరకు షబీనా రాత్రులుగా పరిగణిస్తారు. షబీన అంటే ఒక రాత్రిలో ఖురాన్ వినిపించడం తరావీ నమాజ్ పూర్తి ఖురాన్ ను వినిపిస్తారు.షబీనా రాత్రుల్లో వినే భాగ్యం కలుగుతుంది.షబీనా రాత్రుల్లో దివంగతులైన తమ కుటుంబ సభ్యుల పేరున ఖురాన్ చదివి అంకితమిస్తే వారి పాపాలు క్షమార్హమ అవుతాయని హదీస్ తెలుపుతుంది.

రంజాన్ మాసంలోని 20వ రోజా దీక్ష రోజు నుంచి 26వ రోజా రోజు వరకు ఏదో ఒక రాత్రి షబ్- ఏ- ఖదర్ కావచ్చు అని అంటారు. ఈ రాత్రంతా ఖురాన్ పఠనం నమాజ్ ల ఆధ్యాత్మికత శోభను సంతరించుకుంటాయి.

### " తౌబా "తో జీవనం పావనం ..!

తౌబా ( ప్రాయశ్చిత్తం) చేయడంతో జీవనం పావనం అవుతుందని ఖురాన్ లో ఉంది మరణం దృశ్యం కనబడక ముందు వరకు తౌబా చేసిన అల్లాహ్ క్షమిస్తారని ప్రవక్త తెలిపారు.షబీనా రాత్రుల్లో తౌబా చేయడం వల్ల అధిక ప్రయోజనం కలుగుతుంది. తప్పు చేశామని భావన కలిగి ఇకముందు తప్పులు చేయననే సంకల్పంతో మనస్ఫూర్తిగా అల్లాహ్ ఎదుట అంగీకరించడాన్ని తోబ అంటారు.

### " ఉత్తమమైన రాత్రి "

షబ్ - ఏ -ఖదర్ రాత్రి వేయి నెలల కంటే ఉత్తమమైనదిగా హదీసులు బోధిస్తున్నాయి. అంటే వెయ్యి నెలల పాటు అల్లాహ్ ఆరాధించిన పుణ్య ఫలం ఒక్క షబ్ - ఏ- ఖదర్ రాత్రి చేసిన జాగారం ఆదరణతో సమానం ఈ రాత్రి అల్లాహ్ కు చెందిన దైవదూత జిబ్రాయిల్ ఇతర దూతల సమూహంతో భూమి మీద దిగుతారని విశ్వాసం ఎవరైతే అల్లాహ్ నామస్మరణలో నిమగ్నమై ఉంటారు వారికోసం దూతలు దువా చేస్తారని ఎవరైతే వేడుకుంటూ గడుపుతారు వారి వేడుకోలుకు " అమీన్ " పలుకుతారని మహమ్మద్ ప్రవక్త స్వయంగా తెలియజేసినట్లు గ్రంథాలు బోధిస్తున్నాయి.

# అక్రమ సంబంధమా లేక భూ తగాదాల లేక ఆర్థికపరమైన కారణాలతో ఓ మహిళ మృతికి కారణమైన సంఘటన

## శంషాబాద్ మండలంలో వెలుగు చూసిన ఘటన




శంషాబాద్/మన ప్రగతి గొంతుక

అక్రమ సంబంధమా లేక భూ తగాదాల లేక ఆర్థికపరమైన కారణాలతో ఓ మహిళ మృతికి కారణమైన సంఘటన శంషాబాద్ ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న సంఘటన.ఆదివారం శంషాబాద్ ఆర్.జి.ఐ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...27మార్చి .2024 రోజు సాయంత్రం సమయంలో సంఘీ గూడ గ్రామానికి చెందిన దేశపాగ శంకరయ్య తండ్రి రామయ్య,వయస్సు 54 సం,కులం-మాదిగ,వృత్తి వ్యవసాయం,అనే వ్యక్తి పాలమాకుల గ్రామానికి చెందిన గుడెపు యాదమ్మ భర్త యాదయ్య,వయస్సు 40 సం,కులం మాదిగ,వృత్తి గృహిణి అనే వ్యక్తిని వాళ్ళిద్దరి మధ్య ఉన్న అక్రమ సంబందం విషయంలో ఆర్థిక పరమైన విషయంలో ఉన్న గొడవల కారణంగా,నిందితుడు శంకరయ్య,యాదమ్మను పెద్ద షాపూర్ దేగ్గరనుంచి తన బైక్ మీద ఎక్కించుకొని,నేరుగా సంఘీ గూడ గ్రామ శివారులోని తన అదీనంలో ఉన్న పొలనికి తీసుకపోయడు.అక్కడ యాదమ్మను పారతో కొట్టి చంపి,తరువాత ఆమె మెడలోని బంగారు పూస్తేల తాడు తీసుకొని,ఆమె శవాన్ని కనిపించకుండా చేసి,తప్పించుకోవాలనే ఉద్దేశ్యంతో అక్కడే తన పొలంలోనే అంతకుముందే పైప్ లైన్ కోసం గుంట తీసిన దేగ్గర గుంట తీసి యాదమ్మ శవాన్ని గుంటలో పడేసి పూడ్చిరు.28.మార్చి 2024 నాడు యాదమ్మ తప్పిపోయిన విషయంలో ఆర్జిఐఏ పోలీసు స్టేషన్ నందు యాదమ్మ భర్త గుడెపూయ యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు 05.ఏప్రిల్ .2024 శుక్రవారం శంషాబాద్ పోలీసు స్టాటిన్ కి బదిలీ కాగా,ఆ మరుసటి 06.04.2024 రోజున యాదమ్మ కేసును ఛేదించి నిందితుడు శంకరయ్యను అదుపులోకి తీసుకొని అతని ద్వారా శంషాబాద్ తహశీల్దార్ ఆద్వర్యంలో మృతురాలి శవాన్ని వెలికితీసి,పంచనామా నిర్వహించి,శవ పరీక్ష అనంతరం యాదమ్మ శవాన్ని ఆమె రక్త బందువులకి అప్పగించడం జరిగిందని సూచించారు.అనంతరం అరెస్టు చేసిన నిందితుడు శంకరయ్య ను రిమాండ్ నిమిత్తం రాజేంద్రనగర్ కోర్ట్ ముందు హాజరు పరిచడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# ఆప్ శ్రేణుల సామూహిక నిరాహార దీక్షలు




## అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ శ్రేణుల సామూహిక నిరాహార దీక్షలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ హైదరాబాద్

చట్టవిరుద్ధంగా ప్రతిపక్ష నేతల నిర్బంధం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అని "ఇండియా" కూటమి నేతలు తెలిపారు. ఈడీ, సిబిఐ, ఐటీ సంస్థలు బిజెపికి రాజకీయఆయుధాలుగాపనిచేస్తున్నాయని, ప్రతిపక్ష నేతలపై నిర్దాక్షిణ్యంగా దాడులు, బూటకపు కేసులు, అరెస్టులు ప్రధాని మోడీ నయా నియంతృత్వానికి నిదర్శనమని వారు చెప్పారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును వ్యతరేకిస్తు దేశవ్యాప్త సామూహిక నిరాహార దీక్షలు చేపట్టాలని ఆప్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్, ఇందిరాపార్క్ వద్ద ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కమిటీ వందలాదిమంది ఆప్ శ్రేణులతో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టింది. ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఈ సామూహిక నిరాహార దీక్షలకు తెలంగాణ రాష్ట్ర "ఇండియా" కూటమి నేతలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బలమల్లేష్, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఆర్.ఎస్.పి ప్రధాన కార్యదర్శి జానకిరామ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులూ ఏం.ఆర్.జి. వినోద్ రెడ్డి తదితరులు దీక్ష శిబిరానికి విచ్చేసి మద్దతు మరియు సంఘీభావం తెలిపి అరవింద్ కేజ్రీవాల్ పై పెట్టిన బూటకపు కేసులు ఉపసంహరించుకొని తక్షణమే జైలు నుండి విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ బీజేపీ ను చావుదెబ్బతీస్తాడని మోడీ ప్రభుత్వం బయపడి, కేజ్రీవాల్‌ను ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచాలని భావించి ఈడీ తో అరెస్ట్ చేయించి జైలు లో పెట్టించిందని ఆరోపించారు. ఆప్ నేతలతో ముడిపడి ఉన్న మద్యం కేసులో ఈడీ, సీబీఐ ఒక్క కేసులలో కూడా సాక్ష్యాలు చూపించలేకపోయాయని, ఇదే కేసులో అరెస్టైన మద్యం వ్యాపారి శరత్ చంద్ర రెడ్డి బీజేపీ నుండి రూ. 55 కోట్ల ఎన్నికల బండ్ల కొనుగోలు చేయగానే ఈడీ ఆయనకు ఎలాంటి షరతులు లేకుండా బెయిల్ ఇప్పించింది తెలిపారు. వేల కోట్ల ఎన్నికల బండ్ల కుంభకోణానికి పాల్పడి రాజ్యమేలుతుందని, ఏ అవినీతి మచ్చ లేని అరవింద్ కేజ్రీవాల్ జైలుకు పంపి ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతుందని, ప్రజలు గమనిస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. బలమూరి వెంకట్ మాట్లాడుతూ బీజేపీ తమ కుటిల రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం మండిపడ్డారు. ప్రజలచే ఎన్నుకోబడిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మోడీ తన నియంతృత్వ చేర్యాలతో ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తే ఉరుకునేదిలేదని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ అత్యంత దుర్మార్గపు పాలనా కొనసాగిస్తూ దేశంలో ప్రతిపక్షమే లేకుండా చేస్తూ తన నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నదని తెలిపారు. దేశంలో ప్రతిపక్షమే లేకుంటే ప్రజాస్వామ్య మనుగడ ఉండదని అన్నారు. ఎన్. బలమల్లేష్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలపై రాజకీయ ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ ఈడీ, సిబిఐ లను ఉపయోగించడం దుర్మార్గమన్నారు. రఫెల్, ఎలెక్టోరల్ బాండ్స్ కుంభకోణం వంటి అనేక ఆరోపణలు ప్రధానిపై, ఆయన ప్రభుత్వంపై వచ్చాయని, దానికి ప్రధాని ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ బీజేపీ రాజకీయ ప్రతీకారం భాగమేనని మండిపడ్డారు. ఏం.ఆర్.జి. వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల బాండ్స్ కొనుగోలులో బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణానికి పాల్పడిందని తెలిపారు. ప్రపంచంలోనే అవినీతి రాజకీయ పార్టీగా బీజేపీ మొదటి స్థానంలో ఉందని, ఈడీ, సిబిఐ లు బీజేపీ నేతల పై దాడులు చేసి వారి అవినీతిని బట్టబయలు చేయాలనీ అన్నారు. ఈ దీక్షలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, సోలొమన్ రాజ్, ఎంఏ. మజీద్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, నేతలు కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనిక, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం షురూ...






## మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ...

మన సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ లోని %చీ=% నార్త్ సిటీ రెసిడెన్సీ, భీమా ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ లలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.....రానున్న ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహీధర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జోష్న శివారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, పటాన్ చేరు ఇంఛార్జ్ బండి శ్యామ్ గౌడ్, ఏ - బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్,132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, డివిజన్ ఇంఛార్జ్ పూర్ణ చందర్, సెక్రెటరీ పుల్లం రాజు, గొరిగే బాలప్ప, %చీ=% నార్త్ సిటీ రెసిడెన్సీ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్, అనూప్, నికాంత్, కిరణ్ కుమార్, భీమా ప్రైడ్ రెసిడెన్సీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, సచిన్ రావ్, బాలాజీ, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధిక దిగుబడుల కోసం లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-మెహర్' హైబ్రిడ్ వరి

**క్షేత్రప్రదర్శనలో విశిష్ట లక్షణాలను వివరించిన కంపనీ మేనేజర్ గంగా రెడ్డి**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/కరీంనగర్/రామడుగు:

కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికీ చెందిన రైతు కళాధర్ రెడ్డి,లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి రైతులకు విడుదల చేసినటువంటి లక్ష్మీ-మెహర్ అనే హైబ్రిడ్ వరి విత్తనాన్ని తన 2 రెండు ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది.ఈ వరి విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ,ఈ లక్ష్మీ-మెహర్ విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అధిక రోగనిరోధక శక్తి వుండడంవలన రైతులకు పురుగుమందు పిచికారి ఖర్చు చాల తక్కువ,మొగిపురుగు,తెల్లకంకి,సుడి దోమ లాంటి తెగుళ్లను సమర్ధవంతంగా తట్టుకుంటుంది అనే విశిష్ట లక్షణాలను వివరించారు.ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో కరీంనగర్ జిల్లా మార్కెట్ కి చెందిన రాజరాజేశ్వరి ఆగ్రో యజమాని సుమన్ అలాగే చుట్టు పక్కల 5 గ్రామాల రైతులు 200 మందికి పైగా హాజరుకావడం జరిగింది.

# పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుంది



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 7(చెన్నూర్)

పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందినీ అధిక స్థానాలు కైవసం చేయూకుంటుందినీ 2024 లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అని చెన్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల బాప గౌడ్ అన్నారు. తుక్కు గూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర లో రాహుల్ గాంధీ ఎన్నికలు మ్యానిపేస్ట్ ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందినీ ఆయన అన్నారు.దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనలో అందరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్టంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా పాతణమైనది బీజేపీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పోటీ ఉంటుందినీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నాడని ఆయన పాలన లో అధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుంటుందని కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రధానమంత్రి గా రాహుల్ గాంధీ అవుతారని చెన్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల బాప గౌడ్ అన్నారు.

# ఆపద బాంధవుడు శివకుమార్ గౌడ్

## మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం

గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న కోడూరు శివకుమార్ మరో కుటుంబానికి అండగా నిలిచారు జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుచణ సిద్ధమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించినారు, ఈ సందర్భంగా కుందారపు యాదగిరి ఏనుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మన సాక్షి గొంతుక ఏప్రిల్ 7(చెన్నూర్)

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని పెంచల శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశం లో ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గని ఎన్నుకున్నారు.ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పెంచల శ్రీధర్, కార్యదర్శిగా తూండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా తూర్పటి వెంకటేష్ ఎన్నికయారు.ఎన్నికైన సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా హ్యాండ్ బాల్ పోటీల నిర్వహణకు కృషి చేస్తామన్నారు.

## హైకోర్ట్ జడ్జిని కలిసిన మంచిర్యాల న్యాయవాదులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి//ఉమ్మడి ఆదిలాబాద్

శనివారం హైదరాబాద్ లో హైకోర్ట్ జడ్జి మరియు మంచిర్యాల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డిని క్రొత్తగా ఎన్నుకోబడిన మంచిర్యాల బార్ అసోసియేషన్ కమిటీ కమిటీ సభ్యులు మొదటిసారి ప్రెసిడెంట్ బండవరం జగన్ ఆధ్వర్యంలో హైకోర్ట్ లోని జడ్జి ఛాంబర్ లో మర్యాద పూర్వకముగా కలిసి శాలువా మరియు పుష్ప గుచ్ఛంలతో జడ్జిని సన్మానించారు. జడ్జిని కలిసిన న్యాయవాదుల బృందం ప్రధాన సమస్య అయినా మంచిర్యాల కోర్ట్ బిల్డింగ్ త్వరగా ఏర్పాటు చేయాలనీ, మంచిర్యాల జిల్లాకు రావాల్సిన ఇతర కోర్ట్ ల గురుంచి మరియు కోర్ట్ లలో ఖాళీగా ఉన్న జడ్జిలను త్వరగా భర్తీ చేయాలనీ మరియు ఇతర కోర్ట్ సమస్యల పై వివరించి వినతి పత్రం అందించారు. దీని పై స్పందించిన హైకోర్ట్ జడ్జి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరగా కోర్ట్ బిల్డింగ్ ఏర్పాటుకు మరియు ఇతర సమస్యలను త్వరగా పరిస్కారం అయ్యేటట్టు చేస్తానని హామీ ఇచ్చారని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండవరం జగన్ తెలిపారు. తధనంతరము తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహా రెడ్డి,





తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ జయకర్ మరియు హైదరాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ రవీందర్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి మంచిర్యాల కోర్ట్ భవనం త్వరగా ఏర్పాటు కొరకు మరియు ఇతర కోర్ట్ సమస్యల గురించి తమ వంతు కృషి చేయాలనీ వారిని విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశాధికారి అల్లెం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు కమల మనోహర్ రావు, దండకాయుల మనోహర్ రావు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సోమ ప్రదీప్ చంద్ర, పెసర శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## భారతీయుడు 2 వచ్చేస్తున్నాడు

కమల్ హాసన్ శంకర్ మోస్ట్ అవైటెడ్ 2024 ప్రాజెక్ట్ 'భారతీయుడు 2' చిత్రీకరణ అంతకంతకు ఆలస్యమైన సంగతి తెలిసిందే. దిల్ రాజు ఈ చిత్రాన్ని నిరిమస్తున్నారు. ఎట్టకేలకుచిత్రబృందం నుంచి విడుదల తేది వెల్లడైంది. భారతీయుడు 2 ఆకర్షణీయమైన యాక్షన్ చిత్రం. కమల్ హాసన్ అవినీతిని ఎదిరించే వీర సేనాపతిగా తన పాత్రను తిరిగి పోషించాడు. SJ సూర్య, ప్రియా భవానీ శంకర్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, నేదురుమూడి వేణు, వివేక్ మరియు కాళిదాస్ జయరామ్ తదితరులు నటించారు. తాజాగా లైకా ప్రొడక్షన్స్ నుండి వచ్చిన ప్రకటన అభిమానుల హృదయాలను ఉర్రూతలూగించింది, 'ఇండియన్ 2' జూన్ 2024లో విడుదల కానుందని లైకా వెల్లడించింది. అలాగే మేకర్స్ కమల్ హాసన్ సేనాపతి పాత్రలో అతని ఐకానిక్ రోల్‌ను రివీల్ చేసే పోస్టర్‌ను ఆవిష్కరించింది. ధోతీ, కుర్తా సంప్రదాయ దుస్తులను ధరించి కమల్ హాసన్ ఐకానిక్ ఫోజ్‌తో అదరగొట్టాడు. ఇక పోస్టర్‌లో కమల్ పాత్ర ఏమిటన్నది క్లారిటీ వచ్చింది. అతడు వెనక్కి మడిచిపెట్టిన చేతులకు భేడీలు ఉన్నా తనదైన శైలిలో అవినీతిపరులకు కత్తి పోటు తప్పదని హెచ్చరిస్తున్న ఫోజ్ ఆకట్టుకుంది. 1996లో విడుదలైన భారతీయుడు అప్పట్లో క్లాసిక్ హిట్ చిత్రం. సమాజం నుండి అవినీతిని నిర్మూలించాలనే కనికరంలేని మిషన్‌తో అప్రమత్తంగా మారిన మాజీ స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతి కథతో ఇది రూపొందింది. దీనికి కొనసాగింపు కథతో ఈ చిత్రం రూపొం దింది. ఈ చిత్రం 24 సంవత్సరాల విరామం తర్వాత శంకర్ కమల్ హాసన్‌ల పునఃకలయికను సూచిస్తుంది. ఇండియన్ 2లో కమల్ హాసన్ అవినీతి శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న వృద్ధ సమరయోధుడిగా కనిపించనున్నారు. లైకా ప్రొడక్షన్స్‌రెడ్ జెయింట్ మూవీస్ సంయుక్తంగా నిర్మించారు. శంకర్, బి. జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణ కుమార్ కలిసి రాసిన స్క్రీన్ ప్లేతో, ఇండియన్ 2 మరో స్థాయిని ఆవిరిస్తుందని భావిస్తున్నారు. సుభాస్కరన్ అల్లిరాజా కు చెందిన లైకా ప్రొడక్షన్స్ .. ఉదయనిధి స్టాలిన్ కి చెందిన రెడ్ జెయింట్ మూవీస్ మద్దతుతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది.







## ఈ హీరోయిన్‌కు చెప్పల పిచ్చి

షూస్, చెప్పుల సేకరణలో అరుదైన రికార్డ్ నెలకొల్పింది గ్లామరస్ హీరోయిన్ నుస్రత్ భారూచా. ప్యార్ కా పంచ్ నామా సహా పలు విజయవంతమైన చిత్రాల్లో నటించిన బాలీవుడ్ నటి నుష్రత్ బరుచ్చా అభిమానులందరికీ తన షూ సేకరణ వివరాలను షేర్ చేసింది. తన ఇంట్లో శుభ్రపరిచే సమయంలో తన గదిలో నేలపై ఉంచిన పాదరక్షలపై తనకున్న విపరీతమైన ప్రేమను వెల్లడించింది. నుష్రత్ భరుచ్చా తన ఇన్‌స్టాగ్రామ్ లో తన బూట్ల ఫోటోని షేర్ చేసింది. `నుష్ మరియు ఆమె షూ ఫ్యాక్టరీతో పాటు `కాంట్ పిక్ వోంట్ పిక్ అని రాసింది. ప్రస్తుతం నుష్రత్ భారూచా షూఫ్యాక్టరీపై నెటిజనుల్లో చెణుకులు పడుతున్నాయ్. 2023లో నుస్రత్ నాలుగు సినిమాల్లో నటించింది. అక్షయ్ సరసన సెల్ఫీ చిత్రంలో నటించిన నుస్రత్, బ్లాక్ బస్టర్ తూ జూతి మై మరక్కర్ లో కామియోలో కనిపించింది. ఛత్రపతి చిత్రంలో సప్నాగా నటించింది. అకేలి అనే చిత్రంలోను నుష్రత్ నటించింది. చిచోర్ చిత్రంలో నటించిన నుష్రత్ ఇప్పుడు సీక్వెల్ చిచోర్ 2లోను నటిస్తోంది.




## అను.. ఇక డోస్ పెంచొద్దు

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ నటించిన టిల్లు స్క్వేర్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమాలో టిల్లు కామెడీ, డైలాగ్స్ కు యూత్ ఫిదా అయిపోయారు. రిపీట్ మోడ్ లో సినిమా చూసేస్తున్నారు కుర్రాళ్లు. అయితే ఈ సినిమా విజయం వెనుక ఎన్నో కారణాలు ఉన్నా.. అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ షో కీలక పాత్ర పోషించిందని చెప్పాలి. బబ్లీ గర్ల్, సాంప్రదాయంగా ఉండే అమ్మాయిగా టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకున్న అనుపమ.. ఈ సినిమాతో తనలోని మరో రూపం చూపించింది. గ్లామర్ గేట్లు ఎత్తేసి మరీ యాక్ట్ చేసింది. కారులో సిద్ధుతో కలిసి ఘాటు లిప్ లాక్ సీన్లో నటించి అదరగొట్టింది. దీంతో ఆమె ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రియులు షాక్ అయ్యారు. ఇన్నాళ్లు ఇలా హోమ్లీగా కనిపించిన అనుపమ.. ఎందుకు బోల్డ్ క్యారెక్టర్ చేసిందని తెగ ప్రశ్నలు వేశారు. అయితే నటిగా అన్ని పాత్రలు చేయాలని ఆమె ఆన్సర్ ఇచ్చింది. లిల్లీ రోల్ కోసం ఎంతో కష్టపడ్డానని కూడా చెప్పింది. రొమాంటిక్ సీన్స్ ఎంతో ఈజీ అనుకుంటారని, కానీ నేచురల్ గా చేయడం చాలా కష్టమని చెప్పింది. చూసేవారికి ఎలా ఉన్నా.. చాలా అసౌకర్యంగా అనిపిస్తుందని తెలిపింది. మరి ఈ బ్యూటీ తన నెక్స్ట్ సినిమాల్లో ఇదే బోల్డ్ నెస్ ను కంటిన్యూ చేస్తుందా లేదా అని ఇప్పుడు నెట్టింట చర్చ జరుగుతోంది. ప్రస్తుతం అనుపమ కోసం మేకర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇలానే కంటిన్యూ చేస్తే మాత్రం కథల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏమాత్రం డోస్ పెంచినా కూడా కెరీర్ కు డేంజర్. గ్లామర్ తోనే ఇండస్ట్రీలో నిలదొకుంటారు అనే మాటలో అర్థం లేదు. ఇక కంటెంట్ ఉన్న క్యారెక్టర్ లో కాస్త గ్లామర్ హీట్ పెంచినా మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుంది. అనుపమకు ఈ సమయం చాలా కీలకం.



సంయుక్త మీనన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు ఆ తర్వాత మూడు సినిమాల్లో నటించింది.. ఆ సినిమాలు అన్ని మంచి హిట్ ను సొంతం చేసుకోవడంతో ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ లిస్ట్ లోకి చేరింది.. తన అందంతో నటనతో ఎంతోమంది ప్రేక్షకులని ఆకట్టుకుంది.. ఇక సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫోటోలను పోస్ట్ చేస్తూ వస్తుంది. తాజాగా అదిరిపోయే డ్రెస్సులో ఫోటోలను షేర్ చేసింది.. ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.. ప్రస్తుతం మాత్రం పెద్దగా ఈమెకి అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలోనే ఈమెకి ఎందుకు సినిమా అవకాశాలు పెద్దగా రావడం లేదు అనే దానిపై ప్రేక్షకులు ప్రశ్నలు వేస్తున్నారు.. అందుకు కారణాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు.. ఈ అమ్మడు

## సంయుక్త ఎక్కడ..

ఎక్కువగా గ్లామర్ షో చెయ్యడం లేదు దానికే ఆఫర్స్ రావడం లేదని ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి.. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కొందరు హీరోయిన్లు గ్లామర్ ను నమ్ముకున్నారు.. వాళ్ల సినిమాలు ఫ్లాప్ అయినా కూడా వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు.. ఈ అమ్మడుకు మాత్రం ఇప్పటివరకు చేసిన సినిమాలు అన్ని బ్లాక్ బాస్టర్ హిట్ టాక్ ను అందుకున్నాయి.. కానీ పెద్దగా క్రేజ్ రాలేదు. ఇక ఈమె సోషల్ మీడియా లో కాస్త అందాల డోస్ పెంచితే అవకాశాలు రావచ్చునని ఆమె ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..